"అమ్మగారూ! మీకు ఫోన్ వచ్చిందమ్మా!" అంటూ ఫోన్ నా దగ్గరికి పట్టుకొచ్చింది పనిమనిషి.

"హలో! ఎవరు!"

"నేను ప్రకాశ్ నమ్మా!"

"ఓ! మీరా!"

"నన్ను మీరా అనొద్దమ్మా! నేను మీ బిడ్డలాంటి వాడిని!"

"సరే బాబు! ఏంటి విషయం?"


"ఒక్కసారి మీ ఇంటికి రావాలమ్మా! లేదంటే నేనైనా మీ ఇంటికి వస్తాను. మీతో అర్జంటుగా మాట్లాడాలి. మీ వీలు ఎప్పుడో చెప్పండి!"

"ఏం బాబు! ఏదో ఆదుర్దా కనిపిస్తోంది నీ మాటల్లో. అంతా క్షేమమే గదా!"

"ఆ క్షేమానికేం లేమ్మా!"

"అమ్మాయి చదువుతోంది గదూ పాండిచేరిలో. ఫైనల్ ఇయర్ గదూ.!

"అవునమ్మా."



# కాంచనం-కర్మ విమోచనం

డాక్టర్ భానుమతీ రామకృష్ణ

"అన్నట్టు స భార్య ఆ మధ్య ఊర్లో లేదన్నావ్ వచ్చిందా!"


"వచ్చేట్టు లేదమ్మా. ఇక రాదేమోగూడా. ఆ విషయమే మాట్లాడాలి. ఫోన్‌లో ఇంతకంటే ఎక్కువ చెప్పలేను. వస్తారు గదా." ప్రకాశ్ గొంతు దుఃఖంతో పూడుకుపోయింది.

"అలాగే బాబూ." ఫోను పెట్టేశాను. సడన్‌గా నా మనసంతా కలచివేసినట్లయింది. బంగారం తొన లాంటి కూతురుతో కళకళ లాడే పండంటి సంసారం ప్రకాశ్‌ది. బోలెడు డబ్బూ, వ్యాపారమూ, పేరు - ప్రతిష్ఠ గల కుటుంబం. ప్రకాశ్ తాత తండ్రులది. ప్రకాశ్ ఆగర్భ శ్రీమంతు డనవచ్చు. ఎప్పుడూ నవ్వుతూ అందరితోనూ మాట్లాడే ప్రకాశ్ ఫోన్‌లో మొట్టమొదటిసారిగా ఏడుపు గొంతుతో మాట్లాట్టం విన్న నా మనసు పరిపరి విధాల పోవడం మొదలెట్టింది. భార్య ఇంక రాదేమో అన్నాడే! భర్తనీ, ఎదిగిన కూతుర్ని వదిలి పుట్టింట్లో కూర్చుంటుందా రాధ. చూట్టానికి ఎంతో అణుకువగా, నెమ్మదస్తురాలులా కనిపించేది రాధ. భర్తంటే ఎంతో భక్తి.

డిస్టర్బ్డ్ మైండ్‌తో ప్రకాశ్ ఇంటికి బయల్దేరాను. హాల్లో కెళ్తూనే "రండమ్మా" అంటూ అంతవరకూ మాట్లాడుతున్న ఆఫీస్ స్టాఫ్‌ని పక్క రూంకి పంపించి, నవ్వుతూ వచ్చి "కూర్చోండమ్మా". అంటూ తాను ఆ పక్క సోఫాలో కూర్చున్నాడు. ఈలోగా "సార్ మీకే ఫోన్" అంటూ ఒకమ్మాయి వచ్చింది. "ప్లీజ్ నన్నిప్పుడు ఎవరూ డిస్టర్బ్ చేయవద్దు. తర్వాత మాట్లాడతానని చెప్పు ఎవరు చేసినా" అంటూ ఆ అమ్మాయితో నవ్వు ముఖంతోనే చెప్పి తలుపు వేసి వచ్చి మళ్లీ నా పక్కన కూర్చున్న ప్రకాశ్ ముఖం సడన్‌గా ఓల్టేజ్ డ్రాప్ అయిన బల్బ్ వెలుతురులా కళావిహీనంగా కనిపించింది. ప్రకాశ్ ఏదో చాలా పెద్ద సమస్యనే ఎదుర్కొంటున్నా డనిపించింది. అయినా తెచ్చిపెట్టుకున్న నవ్వుతో "అమ్మా! మీ ఆరోగ్యం బాగుంది కదా!" అన్నాడు ఎలా మొదలెట్టాలో ఆలోచిస్తూ. "ఆ భగవంతుడి దయ వల్ల బాగానే ఉంది నాయనా." అవునూ ఎందుకు నాయనా అర్జంట్‌గా రమ్మన్నావు. ఏమిటీ అదోలా ఉన్నావు. అమ్మాయి పుట్టింటికి వెళ్లిందనేనా!" అని అడిగాను ఉండబట్టలేక.

"లేదమ్మా! పుట్టింటి కెళ్తే నే నెందుకు బాధపడ్తానమ్మా" అంటూ రెండు చేతుల్తో ముఖం దాచుకుని "అది వెళ్లగూడని చోటుకే వెళ్లిందమ్మా!" అంటూ వెక్కి వెక్కి ఏడుస్తున్న ప్రకాశ్‌ని ఎలా ఓదార్చాలో అర్థంగాక అయోమయంగా అవాక్కయిపోయాను. నా బుర్ర మొద్దుబారిపోయింది. మళ్లీ ప్రకాశ్ కండ్లు తుడుచుకుని చెప్పడం మొదలెట్టాడు. "అమ్మా మీరు నా తల్లి లాంటి వారు. మీద గ్గర నే నేదీ దాచదల్చుకోలేదు" అన్నాడు. 'చెప్పు నాయనా!' అన్నాను.

"అమ్మా చాలా ఏండ్లుగానే వాడు మా ఇంటికి నా భార్య రాధ వాళ్ల కుటుంబ స్నేహితుడుగా వస్తూ ఉండేవాడు. రాధ అతనంటే చాలా అభిమానం కనబరిచేది. నేను అదంతా వాళ్ల కుటుంబానికి 'వెల్ విషర్'గా




అభిమానిస్తోందనుకున్నా మొదట్లో. నేను 'బిజినెస్' విషయంగా క్యాంపుల కెళ్లినప్పుడు రోజులతరబడి మా ఇంట్లోనే ఉండేవాడట. నేను ఊరి నుంచి తిరిగి వచ్చాక "వచ్చారా!" అంటూ రాధ నన్ను పలకరించకుండా అతనితో పేకాట ఆడుతూ కూర్చుండేది. నా మనసు బాధపడ్డా రాధ మీద నమ్మకంతో అవన్నీ పిచ్చి ఊహలనీ, నా భ్రమలనీ సరిపెట్టుకొనే వాడివి. నేను ఊర్లో లేనప్పుడు అతను నా భార్య రాధను బీచికి తీసుకెళ్లడం, సినిమాలకు తీసుకెళ్లడం, క్లబ్బుకు తీసుకెళ్లడం మొదలెట్టాడు! ఇది చూసిన కొందరు నా ఫ్రెండ్స్ నాతో చూచాయగా అన్నారు. నాలాగే ఏండ్లు పైబడ్డ నా భార్య రాధని అనుమానించడాని కిష్టం లేక నా మనసులో తెలీని అందోళన కలిగినా బలవంతంగా అదంతా మింగేసేవాడిని మా బిడ్డ జీవితం దెబ్బతినగూడదనే ఉద్దేశ్యంతో.

"రాను రాను నేను ఇంట్లో వచ్చిన వాళ్లతో వ్యాపార విషయాలు మాట్లాడుతూ కూర్చున్నప్పుడు కూడా నన్ను లక్ష్యపెట్టకుండా, వచ్చిన వాళ్లను ఖాతరు చేయకుండా వాళ్లిద్దరూ మితిమీరిన చనువుతో ప్రవర్తించడంతో నాలోని ఓర్పు నశించి ఒకసారి రాధని మందలించాను. దాంతో నా మీద కోపంతో రాధ నాతో మాట్లాడటం మానేసింది. అతడు గ్రహించి నాలుగు రోజులు రావడం మానేశాడు. మనసు బాగోలేదని పుట్టింటికి వెళ్తొస్తానని వెళ్లింది.

"మా పాప లీవుల్లో ఇంటి కొచ్చింది. వాళ్లమ్మ పుట్టింటి కెళ్లిందని నేను చెప్పడం వల్ల తక్షణం తానూ అమ్మమ్మ వాళ్లను చూసి అమ్మా నేను కలిసి వస్తాం నాన్నా" అంటూ వెళ్లింది.

"రాధ పుట్టిల్లు ఏ ఊరు బాబు" అని అడిగాను.

"బెంగుళూరు. వెళ్లిన మర్నాడే మా పాప మొఖం వెళ్లాడేసుకొచ్చింది. అప్పుడే వచ్చేశావేం తల్లీ!" అన్నాను. 'డాడీ' అంటూ పాప నన్ను కావలించుకుని ఏడ్చింది. నేను కంగారుపడిపోయాను. 'అమ్మమ్మ వాళ్లు బాగున్నారు కదా, అమ్మ రాలేదా' అని అడిగాను.

"పాప ముఖం పక్కకు తిప్పుకుని వాళ్లంతా ఏదో యాత్ర కెళ్లారు. అక్క డెవ్వరూ లేరు. అందుకే వచ్చేశాను" అంది కండ్లు తుడుచుకుంటూ. "పిచ్చి తల్లీ అందుకు ఏడుపెందుకు" అన్నాను. "ఏం లేదు డాడీ అమ్మమ్మ పావం బాత్‌రూమ్‌లో కాలుజారి పడిపోయిందట" అంది. "మరి యాత్ర కెళ్లిందన్నావే! ఎలా వెళ్లింది" అంటే, "ఏమో డాడీ! నేను రెస్టు తీసుకొంటా" అని ఒక్క పరుగుతో తన రూముకి వెళ్లిపోయింది. మర్నాడే - "డాడీ నేను తిరిగి హాస్టల్‌కి వెళ్లిపోతున్నాను" అంటూ ప్రయాణం కట్టిన పాప ప్రవర్తన నాకు విచిత్రంగా కనిపించింది.

"పాపకి నే నంటే పంచప్రాణాలు. నన్ను విడిచి వెళ్లలేక వెళ్లే ముందు నా కాళ్లకు నమస్కారం చేసి కండ్లు తుడుచుకుంటూ వెళ్లింది. పాప కేదో మానసికంగా బాధ కలిగిందని నా మనసు బాధపడ్డది. పాపకు తోడుగా పంపిన మా ప్యూన్ వెంకన్న ఆతను పిలిచి అడిగాను. వాళ్ల అమ్మమ్మ వాళ్లు ఊర్లో లేనందున పాప ఏమైనా ఇబ్బందిపడ్డదా. ఏ ఊరు కెళ్లారు వాళ్లంతా అని నేను పూర్తి చేయకముందే వెంకన్న తలొంచుకొని "అది గాదయ్యా! అసలు రాధమ్మ గారు వారమ్మ గారింటికి వెళ్లలేదంట. పావ అమ్మమ్మ గారు బాత్‌రూమ్‌లో పడి కాలికి దెబ్బ తగిలి మంచంలో ఉన్నారు. మీ బావమరుదులు ఇద్దరిలో లండను ఒకాయన, అమెరికా ఒకాయనా వెళ్లారంట పెళ్లాల్ని తీసుకుని... పనోళ్లున్నారు! 'మరి రాధ ఎక్కడి కెళ్లింది' అని అడిగాను. వెంకన్న నా ముఖం చూసి చెప్పే ధైర్యం లేక నేల చూపులు చూస్తూ "అమ్మగారు బెంగుళూరులో మన ఫారమ్ హావును కెళ్లారంట!"

"అది విన్న తర్వాత నాకు అర్థం అయింది జరిగిన అనర్థం ఏమిటో. వెంకన్నని ఏం జరిగిందో దాచకుండా పూర్తిగా చెప్పమన్నాను.

"వెంకన్న మా తండ్రిగారి కాలం నుంచీ మా శ్రేయోభిలాషిగా మా ఫామిలీలో ఒకడుగా వస్తున్నాడు.


"ఏం చెప్పనయ్యా. తీరా అక్కడి కెళ్లి కారు దిగి మన ఫారమ్ హావుసింట్లో మమ్మీ అంటూ మెట్లెక్కి పాప మేడ మీది కెళ్లింది. అంతే నే చూస్తేనే ఉన్నా ఎంత వేగంగా అమ్మాయి గారు పైకెళ్లారో అంత కంటే వేగంగా గబగబ మెట్లు దిగొచ్చి "వెంకన్నా మనం ఇక్కడి నుంచి వెంటనే వెళ్లిపోవాలి"

అన్నారు ఏడుపాపుకుంటూ. నేను అర్థంగాక అమ్మగారు లేరేమో అనుకొని పైకి చూశాను. రాధమ్మగారు "పాపా పాపా" అంటూ మెట్లు దిగి వచ్చారు. ఆమెవెనకాలే ఇక్కడ మనింటికి ఎప్పుడూ అమ్మ గారి కోసం వచ్చే ఆసామీ రావడం కనిపించింది. ఇంక అక్కడ ఒక్క క్షణం కూడా ఉండబుద్ధి పుట్టలా. అమ్మాయి గారి వెనకాలే పెట్టే బేడా తెచ్చి కార్లో పడేశా."

"పాప అంత త్వరగా తిరిగి హాస్టల్‌కి ఎందుకెళ్లి పోయిందో, వెళ్లే ముందు నన్ను కావలించుకుని ఎందుకేడ్చిందో అప్పు డర్థమైంది.

"పూర్ ఛైల్డ్" అంటూ రెండు చేతుల్తో తల పట్టుకుని నిట్టూర్చాడు ప్రకాశ్. అంత మంచి ప్రకాశ్ హృదయాన్ని గాయపరచిన రాధ మీద ఆ క్షణంలో నాకు కోపమూ, అసహ్యమూ కలిగాయి. ప్రకాశ్ చెప్పిందంతా విన్న నేను "బాధపడకు బాబు పూర్వ జన్మంలో శత్రువులు ఈ రూపంలో వస్తుంటారు. తర్వాత ఏమైంది నాయనా" అన్నాను.

"పాప వచ్చిన మర్నాడే తనూ రైలు దిగింది." నేను ఎందు కిలా చేశావని అడుగుతా ననుకుందో ఏమో 'గిల్టీ'గా నా దగ్గర కొచ్చి 'నా స్నేహితురాలి పెళ్లి కెళ్లా. అలాగే మన ఫారం చూసినట్లవుతుందనీ....' అని రాధ చెప్తూంటే నేను అంతా దిగమింగి "మంచి పని చేశావ్! వెళ్లిన పని బాగానే అయింది కదా!" అన్నాను. నాకు తెలిసిపోయిందేమో అనే అనుమానంతో బెరుగ్గా నా వైపు చూసి, "పాప వెళ్లిపోయిందా?" అన్నది. ఇక నా వల్ల కాలేదు. "అవునూ, నీకు వాడుంటే పా పెందుకూ! నే నెందుకూ! నీ వొక తల్లిననే మాటే మర్చిపోయావా!" "అది కాదు, పాపా" అంటూ ఏదో చెప్పబోతున్న రాధను కొట్టాను రగిలిపోతున్న నా గుండెను చల్లార్చేందుకు. నా జీవితంలో మొట్టమొదట రాధను కొట్టానమ్మా!" అంటూ ప్రకాశ్ రెండు చేతుల్లో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడవడం చూసి నాకు దుఃఖం పొంగు కొచ్చింది. "ఊరుకో నాయనా!" అన్నాను ఓదారుస్తూ. "రాధంటే నా కెంత ప్రేమో మీకు తెలుసు. మా పెళ్లి నాటి నుండి మీరు మా ఇంటి కొస్తున్నారు. మే మిద్దరం ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నాం. మా అంత అదృష్టవంతులు లేరనే వాళ్లంతా. నేను అదే అనుకున్నాను. రాధ పేర కొన్ని లక్షల ఆస్తి కొన్నాను. కొన్ని లక్షలకు నగలు కొనిచ్చాను. పైగా నేను కొడుతున్నాననీ, తిడుతున్నాననీ నా మీద అందరికీ చెప్పి తను నాతో ఉండలేకపోతున్నాననీ మా అమ్మ నాన్నతో కూడా చెప్పింది. వాళ్లు నన్ను కోప్పడ్డారు. భరించలేక ఒక రోజు నిజం చెప్పమని దేవుడి ముందు నిలబెట్టి అడిగాను. ఒప్పుకొన్నది. అతనితో తనకు గల అనుబంధం నిజమేననీ, అది తప్పేనని ఒప్పుకుంది. అయితే ప్రమాణం చేసి చెప్పమన్నా - ఇక మీద అతనితో సంబంధం తెంచేసుకుని ఇక వాడిని కలుసుకోననీ ప్రమాణం చేసింది. వారం రోజులు తిరగకుండానే మళ్లీ మొదలైంది వాడి ఫోనూ, వాడు మా ఇంటికి రావడం. ఇద్దరూ నవ్వుతూ కబుర్లు చెప్పుకోవడం. ఈ సారి రాధలో ఏదో కొంత తెగింపు కనబడ్డది.




అది వాడు కలగజేసిందే."

"మీ అమ్మగారు, నాన్నగారూ ఈ ఊర్లోనే ఉన్నారుగా! వారు కలుగజేసుకోలేదా ఈ విషయంలో" అన్నాను. "అయితే ఇప్పుడు రాధ ఎక్కడుంది?"

"బెంగుళూరులో ఉన్న మా ఫారమ్ హవుస్‌లోనే ఉందిట. ఆ ఫారమ్ తన పేరుతోనే ఉంది."

"తన కొక కూతు రుందనే విషయం కూడా మర్చిపోయి, కొన్ని లక్షల విలువ చేసే నగలూ, బేంక్ నుంచి డబ్బు డ్రా చేసి తీసుకెళ్లిందమ్మా పిచ్చి రాధ. డబ్బు కోసం వాడు రాధను మోసం చేస్తున్నాడే అనే నా బాధ. రాధ చాలా పిరికిదమ్మా! ఇన్నోసెంటమ్మా. నేను రాధని ఇలాగే వదిలేస్తే దాని జీవితం, నా జీవితం, నా బిడ్డ జీవితం కూడా సర్వనాశనం అవుతా యని కుమిలిపోతున్నానమ్మా. ఈ విషయంలో మీ సలహా సహాయం నా కేదైనా చేయగలరామ్మా" అని ప్రకాశ్ అడుగుతుంటే నా కండ్లలో నీళ్లు తిరిగాయి.

"తప్పకుండా నా వల్ల అయిన సహాయం చేస్తాను బాబు. డబ్బు కోసమే రాధను ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నాడంటే ఆ నిజం ఒక రోజు రాధ తప్పకుండా తెలుసుకుంటుంది. అయితే నేను వెళ్లి రాధతో మాట్లాడనా?"

"అంతకంటేనా! రాధ మనసు మార్చుకుని ఇక్కడికి వచ్చినా ఆమెను ఎప్పట్లా ప్రేమగా చూసుకుంటానమ్మా." ప్రకాశ్ సహనానికీ, క్షమా గుణానికీ నాకు ఆశ్చర్యం కలిగింది.

ప్రపంచంలో ఆడదాని అంతరాంతరాల్ని అర్థం చేసుకోగలిగిన అరుదైన మగాళ్లలో ఒకడుగా కనిపించాడు ప్రకాశ్. అయినా ప్రకాశ్‌ని ఒకటి అడగా లనిపించింది. "రాధ తిరిగి వస్తే ఆమెతో ఎప్పటిలా ఉంటానన్నావే! అది సాధ్యమేనా ప్రకాశ్! ఆమెతో సంతోషంగా ఉండగలవా ప్రకాశ్. నీకు మనశ్శాంతి ఉంటుందా."

"తను మనస్ఫూర్తిగా నేను, నా బిడ్డ కావాలని తన తప్పు తెలుసుకుని వస్తే రాధని పువ్వుల్లో పెట్టి ముందుకంటే ప్రేమగా చూసుకొంటానమ్మా. ఎందుకంటే నా కంటే కూడా ఎక్కువ మానసికంగా నలిగిపోతుంది గనక నేను అర్థం చేసుకోగలను గనక!.... ఒకటి చెప్పండమ్మా! భర్తే ఇలా చేస్తే భార్య అతన్ని క్షమించి అర్థం చేసుకుని, సంసారం కోసం సంతోషంగా ఉండడంలా! కొమ్మలతో, కాయలతో ఉన్న చెట్టును నరికివేయడం సులభం కాని అంత చెట్టును మళ్లీ నాటడం కష్టం గదమ్మా!" అని అంటున్న ప్రకాశ్ ఆడదాని అంతరంగాన్ని అర్థం చేసుకొన్న గొప్ప విశాల హృదయుడుగానూ, అంతకంటే గొప్ప వేదాంతిగానూ ఆ క్షణంలో నాకు కనిపించాడు.

ఒంటరిగా ఉన్న నాకు తోడుగా ఉంటానికి ఖాళీగా పడి ఉన్న మా ఇంటి డౌన్ స్టేర్స్‌లో ఒక పోర్షన్‌లో తమిళ మామీకీ ఆమె భర్తకీ అద్దె లేకుండా ఉంటానికి ఇచ్చాను. వసంత మామీ చాలా జాలీ టైపు మనిషి. ఒక్క సినిమా వదలకుండా అన్ని సినిమాలు చూస్తుంది భర్త ప్రాణాలుతోడేసి.

ప్రకాశ్‌తో మాట్లాడి ఇంటి కొస్తూనే వసంత మామీ ఎదురైంది.

"ఏం మామీ ఎక్కడి కెళ్లారు? అర్జంటుగా వెళ్లిపోయారే!" అంటూ -

"అవును చాలా అర్జంట్‌గానే వెళ్లాల్సి వచ్చింది తెలిసిన వాళ్ల ఇంటికి!" అన్నాను.

"అలాగా! మీరు హడావిడిగా కారెక్కుతుంటే సినిమాలో దొంగల్ని పట్టుకోవడానికి పోలీసులు పరుగెత్తుకెళ్లి జీపులో కెక్కినట్లు కనిపించింది." అన్న వసంత మాటలకు నాకు నవ్వొచ్చింది. వసంత మామీ ఏది మాట్లాడినా తను చూసిన సినిమాల్లో ఏ సీనునో, ఏ హీరోనో, ఏ హీరోయిన్నో పోల్చి చెప్పకుండా మాట్లాడదు. అంత సినిమా పిచ్చి.

"ఇంతకీ అంత అర్జంట్‌గా వెళ్లారే ఏమిటి విశేషం!" అంటూ వసంత మామీ మళ్లీ నిలదీసి అడిగింది. చెప్పొచ్చునా చెప్పగూడదా! చెప్తే మళ్లీ ఏ సినిమా కథతోనో, సీన్లతోనో పోలుస్తుంది వసంత మామీ. నే చెప్పే విషయం ఏది అయినా మామీ ఎవరికి చెప్పదన్న నమ్మకంతో ప్రకాశ్ విషయం మెల్లిగా చెప్పా. వసంత మామీ ఫక్కున నవ్వి "అయ్యో మామీ! మీరు చెప్పింది నే చూసిన ఒక సినిమా కథలా ఉందే! అదే హిందీ పిక్చర్ మామీ 'గుమ్‌రాహ్' అన్నది. అరవ వాళ్లు హ పలకరు. నాకు నవ్వొచ్చింది. నే ననుకున్నంతా అయింది.

మామీ సినిమా పోలిక లేకుండా ఏ విషయమూ చెప్పదు, వినదు. "గుమ్‌రాహ్"లో కథ వేరేగా పోతుంది. ప్రకాశ్ మంచివాడు గదా!" అన్నాను. "అట్లా అనకండి మామీ! ప్రకాశ్ పెళ్లాన్ని ఎంత సాధించితే బిడ్డను కూడా వదిలేసి వెళ్లిపోయిందో!" అని మామీ అంటూండగా, ఏమిటి నా కథనా చెప్తున్నావ్ మామీ" అంటూ కాంతామణి వచ్చి మా ముందున్న సోఫాలో కూర్చుంది. "ఆ! వచ్చావా! కరెక్ట్! ఇది కూడా నీ కథ లాంటిదే ఇంచుమించు. ఈ మామీ ఆ ప్రకాశ్ మంచి వాడంటుంది. అతనుమంచి వాడైతే పెళ్లాం చెప్పకుండా ఎందుకు ఇంట్లోంచి వెళ్తుంది. నువ్వే చెప్పు కాంతామణి మామీ" అన్నది నగటు ఆడదైన మామీ. "అసలు కథంతా చెప్పు. తర్వాత నేను ఎవరు మంచి వాళ్లో ఎవరు చెడ్డవాళ్లో, చెప్తాను" అన్నది కాంతామణి.

ప్రకాశ్ భార్య గురించి, ప్రకాశ్ గురించి, నాలుగు ముక్కల్లో వసంత మామీ నాలుగైదు సినిమా కథలతో, సీన్లతో పోల్చి చెప్పింది. కాంతామణి ఒక్క నవ్వు నవ్వి నన్ను చూసి "పావం ఈమె చాలా పాతకాలం మనిషి కాని, రాధ బాధ నే నర్థం చేసుకోగలను! ఇలా మంచిగా పైకి కనిపించే భర్తలు భార్యల్ని పెట్టే పాట్లు నాకు తెలును. అనుభవమేగా నాక్కూడా!" అన్నది కాంతామణి. వసంత మామీ, కాంతామణి మామూలు ఆడవాళ్లలా ప్రకాశ్ లాంటి మగవాళ్లుంటారని అర్థం చేసుకోకుండా మాట్లాడుతున్నారేమో అనిపించింది. అయినా రాధను గురించి వాళ్ల అభిప్రాయం తెలుసుకోవాలనే ఉద్దేశంతో, "రాధ స్వతహాగా సాధువు, అమాయకురాలనే చెప్పవచ్చు. నాకు తెలిసినంత వరకూ నేను చూసినంతవరకూ అణుకువతోను, బిడియంతోను, భర్త యందు ప్రేమాభిమానాలు గల కుటుంబ స్త్రీగా ఉన్న రాధ కెందు కిలాంటి దుర్బుద్ధి పుట్టిందీ అన్నదే నా ప్రశ్న!" అన్నాను.

కాంతామణి కాస్త కోపంగా "ఏమండీ! ఎంతసేపూ రాధనే ఎందుకు తప్పు పడతారండీ. ఒకే సైడు ఎప్పుడూ తీసుకోకూడదు" అంటూ కాంతామణి రాధని సమర్థిస్తుంటే వసంత మామీ నా వేపు చూసింది. అర్థమైంది! కాంతామణి తనలో తను నవ్వు కొంటూ "ప్రకాశ్‌లో ఏదో లోపం ఉండి ఉండాలి. లేకపోతే రాధ అలా చేయదు" అన్నది అనుభవంతో చెప్పినట్లు. కాంతామణి మాటలకు నా మనసు చివుక్కు మంది.


"మీకూ తెలీదేమో ప్రకాశ్ 'జమ్ ఆఫ్ ఏ బోయ్" అన్నాను వాళ్లను రెచ్చగొడుతూ.

"ఉండొచ్చు, భార్యకు అలా కనిపించకపోవచ్చు" అన్నది కాంతామణి.

"లక్షణంగా తెల్లగా అందంగా ఉంటాడు. ఆజానుబాహు ప్రకాశ్. శ్రీరామచంద్రుడిలా! ఇంకా రాధే పొట్టిగా, ఛామనఛాయ రంగులో ఉంటుంది. ప్రకాశ్ అందానికీ, పర్సనాలిటీకీ తగ్గ భార్య కాదనే ప్రకాశ్ తల్లి ఇప్పటికీ అందరితో అంటూ ఉంటుంది!" అన్నాను.

"అక్కడే మీరు పొరపాటు పడుతున్నారు. ఇన్ని ఉనా[illegible]కు నచ్చని విషయం ఏదో ఉంది [illegible]లో."

# ఇదీ పగిడేరు ప్రశ్నే?!



చనిపోయింది తాను కానపుడు
నిజమే!
పదుగురిలో చావు పెళ్లితో సమానమే!
లేలేత శరీరా లన్నీ
కుప్పకుప్పలుగా ఎన్‌కౌంటర్లై కుళ్లిపోయినప్పుడు
ఆ చనిపోయింది తాను కానపుడు
అవును కదా!
ఆ చావు మరి పెళ్లితో సమానమే!!
కానీ ... వీరులై మరణాలని వరిస్తున్న వా ళ్లెవ్వరు??
వరవరుడా? సముద్రుడా ?? ఇదీ పగిడేరు ప్రశ్నే?!
అర్థాంతరంగా కోరి మృత్యువు కోరలోకి దూరి
ఇంకి కడతేరిపోతున్న సముద్రా లెన్ని ??
వరవరుడా? ఇదీ పగిడేరు ప్రశ్నే?!
నాయకత్వపు నిషాలో కూరుకుపోయి
సీతారాము డెందుకు సముద్రుడు కాడు ?? ఇదీ పగిడేరు ప్రశ్నే??
ఎంచుకోక ఎంచుకోక
ఎందు కా సముద్రుడు మరణాన్నే ఎంచుకోవాలీ?
ఎవరి కోసం అలా వాడి వలలో
తోడేసిన చేపపిల్లయి పట్టుబడిపోవాలీ?
నత్తగుల్లల కోసమో ... తనలో బతికే
మొసళ్లూ తిమింగలాల కోసమో
ఆ పోలీసుల చేతిలో
విలువైన తన ప్రాణాన్నీ ... తన తేజాన్నీ ...
త్యజించడ మెందుకు?
వరవరుడా!
ఇదీ పగిడేరు ప్రశ్నే!
అడవులూ
తుపాకులూ అన్నీ తామే అయి కూడా
నిస్సహాయంగా ...
రక్షణే లేనట్టు నేల కొరిగి
వాళ్ల తల్లి ప్రాణాలని నిలుపునా
మరోసారి చీలుస్తూ
ఘనీభవిస్తూంటే సముద్రాలు -
అదంతా ఇలా
నేల తల్లి విముక్తి కోసమే నంటూ ... ఇంకా ... ఇంకా ...
కడుపులో చల్ల కదలని
మీ కవిత్వా లెందుకు?
మీ అబద్ధా లెందుకు??

['సంతకాలు'లో వరవరరావు 'పగిడేరు' పద్యం చదివాక ...] జయప్రభ

"ఏడ్చినట్లుంది. భార్య ప్రవర్తన బాగాలేదని తెలిసీ, ఆమె నోటనే నిజం చెప్పించీ, భార్యను క్షమించీ, ఇక మీద అలా చేయనని దేవుడి ఎదుట ప్రమాణం చేయించినా, మళ్లీ రెండు రోజుల్లో మొదటి కొచ్చిందంటే రాధ ఏ విధంగా మనస్సాక్షి గల ఆడదంటావ్' కాంతామణీ!" అన్నాను.

కాంతామణి నవ్వి "క్షమా గుణమే ప్రకాశ్ 'వీక్‌నెస్'గా రాధ తీసుకొని ఉండవచ్చని మీరు ఎందు కనుకోగూడదు. అతను నిజంగా మగతనం గల వాడైతే రాధ ప్రవర్తన తెలిసిన తక్షణం రాధను చచ్చేట్లు చావబాది, రాధతో ఇక నా ఇంట్లో ఉండొద్దు. కుక్క ముట్టిన కుండవు నీవు నాకు అక్కర్లేదు గెటవుట్ ఆఫ్ మై హౌస్ అని రాధని మెడబట్టి బయటికి గెంటి ఉండాలి గదా! అతనేం మగవాడండీ! చవటలాగా భార్య చేత ఒట్లు వేయించుకోవడం, ప్రమాణాలు చేయించుకోడం! అలాంటి వెన్నెముక లేని భర్తను భార్య ఎలా గౌరవిస్తుంది. రాధ గాబట్టి అలాంటి భర్తతో ఇంతకాలం కాపరం చేసింది. నేనైతే అదిలోనే అతనికి గుడ్‌బై చెప్పి వెళ్లిపోయేదాన్ని." కాంతామణి మాటల్లో ఆ క్షణం నా కొక నగ్నసత్యం గోచరించింది. కొందరు ఆడవాళ్ల మనస్తత్వాలు విచిత్రంగా ఉంటాయి. అలా చావబాదే భర్తలను గౌరవించే భార్యలూ ఉన్నారు, హేట్ చేసే వా రున్నారు.

భార్య ప్రవర్తన బాగాలేదని తెలిసి ఎంత మంచివాడైనా క్షమా గుణంతో ప్రవర్తించడంలో, రాధకు ప్రకాశ్ లోకువైనాడేమో! మళ్లీ అందుకుంది కాంతామణి. "ఒక్కమాట చెప్పమంటారా! తన ప్రవర్తన తెలిసిపోయిందన్న తర్వాత ఒక విధంగా అంతకుముందున్న భయం కూడా పోయిన రాధ ఎక్కడుంటే అతనేం చేయగలడనే ధీమాతో అలా చేసి ఉండవచ్చు గదా. తన స్వేచ్ఛకి అడ్డుగా ఉన్నాడని దూరంగా వెళ్లిపోయిందనుకోండి!" అన్నది కాంతామణి. నా మనసు పరిపరివిధాల పోవడం మొదలెట్టింది. అంత అనుభవజ్ఞురాల్లా మాట్లాడుతున్న కాంతామణిని ఒక్క విషయం అడిగి తెలుసుకోవాలనిపించింది.

"అంతా సరే ఒకవేళ రాధ మనసు మార్చుకుని మళ్లీ భర్త దగ్గరికి ఎప్పటికైనా వస్తే ప్రకాశ్ క్షమించి ఎప్పట్లా భార్యను ప్రేమగా చూసుకొన్నా గూడా ప్రకాశ్..." అని నేను పూర్తి చేయకమునుపే కాంతామణి చివ్వున కుర్చీలోంచి లేచి నిలబడి "ఎలా చూసుకుంటాడండీ. ఎంగిలిపడ్డ మనిషిగానే గదా భర్త చూస్తాడు ఎంత మంచివాడైనా."

"అతని మనసులో తన భార్య అనే భావం పరిపూర్ణంగా కలుగుతుందా. ప్రతిక్షణం రాధ అతని ఎదుట ఎన్నిసార్లు చచ్చి బ్రతకాలో ఆలోచించారా" అని కాంతామణి చెప్పుకుపోతుంటే నా బుర్ర గిర్రున తిరగడం మొదలెట్టింది.

"ఇంతెందుకు నా స్వంత విషయమే చెప్తాను. మీకు నా గురించి తెలుసు. నా భర్త ప్రకాశ్ లాంటి సుందరరూపి కాదు. అంత విశాల హృదయుడూ కాదు. ప్రకాశ్ అందానికి పర్సనాలిటీకి రాధ



"ఓ బాటిల్ నిమ్మరసంలో కొద్దిగా బాదంపప్పు, రెండు స్పూన్లు పసుపు, ఓ వంద గ్రాములు చక్కెర కలుపుకుని, పొద్దుటే లేవగానే ఓ స్పూను, రాత్రి పడుకోబోయే ముందు ఓ స్పూను తాగాలి" చెప్పాడు పరమేశ్వరం.

"అలా తాగితే ఏమవుతుంది?" ఉత్సాహంగా అడిగాడు పరాంకుశం.

"బాటిల్ నిమ్మరసం పరిమాణం తగ్గుతుంది" బదులిచ్చాడు పరమేశ్వరం.

ఎన్.జి.శేషాద్రి [పావగడ]

తగదన్నారే - అలాగే నా కున్న అందానికి నా భర్త కురూపి అనే చెప్పాలి. నా కిష్టం లేకుండానే మా అమ్మా నాన్నా అతన్ని నాకు అంటగట్టారు. మా ఆయన నా సంతోషం గురించీ, సుఖాల గురించి ఏనాడూ పట్టించుకోలేదు. న న్నొక పిల్లల్ని కనే మిషన్‌లా ట్రీట్ చేసేవాడు. పిల్లల కోసం ఎన్నో యేండ్లు ఓర్చుకున్నా. కేవలం ఆడది మగాడి సుఖం కోసమే బ్రతకాలనే ఆయన తత్వం రాను రాను నాకు అసహ్యం కలిగించి, ఒక రోజు తెగించి పిల్లల్తో ఆయన్ని వదిలి బయటి కొచ్చేశా. మా ఆయనకు, నాకు కూడా కామన్ ఫ్రెండ్, ఒకాయన మాకు దూరపు బంధువు కూడా! న న్నాదరించి తన ఇంట్లో చోటిచ్చాడు. మా పుట్టింటి వాళ్లూ, బంధువులూ, భర్తని వదిలి పరాయి మగాడింట్లో ఉన్నందుకు నన్ను వేలెత్తి చూపించినా నేను కేర్ చేయలేదు."

"అవును అదేదో సినిమాలో హీరోయిన్‌లాగా" అన్నది వసంత మామీ.

"నువ్వుండు మామీ నీ దొక సినిమా గొడవా! మా ఆయన అంతటితో ఒదిలాడనుకున్నారా. పిల్లల్తో నన్ను తన దగ్గర కొచ్చి ఉండమని రోజూ ఫోన్ల ద్వారా బ్రతిమాలాడు. నా కిష్టం లేదు. నేను రాను అన్నాను."

"పాపం వెళ్లి ఉండాల్సిందేయ్. మీ ఆయన అంత బ్రతిమాలినప్పుడు! అదేదో సినిమాలో నాకు గుర్తురాలా హీరోయిన్‌ను విలన్ లాంటి హీరో మనసు మార్చుకుని రమ్మంటాడు" అన్నది వసంత.

"పాపం లేదు పుణ్యం లేదు. నేను వెళ్లి తనతో మళ్ళీ ఉండలేదన్న కోపంతో స్కూలు కెళ్లి నా పిల్లలకు నా మీద ఉన్నవీ, లేనివీ చెప్పి వాళ్ల మనసుల్లో విషం పోసేవాడు. వాళ్లు చదువు పాడుచేసేవాడు."

"అవునూ! నువ్వు వెళ్తూనే ని న్నాదరించిన ఆ పెద్ద మనిషి భార్య అతనితో పోట్లాడి అదేదో సినిమాలో హీరో ఫ్రెండ్ భార్యలాగే అపార్థం చేసుకుని పుట్టింటి కెళ్లిపోయింది! అన్నట్టు ఆవిడ మళ్లా రాలేదు గదూ!" అన్నది వసంత తన ధోరణిలో.

"రాలేదు. అదొక పెద్ద కథలే/ హోటలు మెతుకులు తినలేక, జబ్బుతో మంచానపడ్డా మా ఆయన కబురు పెడితే చూడకపోతే బాగుండదని వెళ్లాను. మంచంలో ఉన్న మా ఆయన నన్ను చూస్తూనే బాగున్నావా? పిల్ల లెలా ఉన్నారు? నాతో ఉండకూడదా? అంటా డనుకున్నా. అబ్బే!"

"ఏమన్నాడేంటి!" అన్నది వసంత మామీ క్యూరియాసిటీతో కాస్త ముందుకు జరిగి.

"ని న్నాదరించిన అతను నిన్ను బాగా చూసుకుంటున్నాడా! అన్నట్లు అతని పెళ్లాం కూడా నీ గురించి పుట్టింటి కెళ్లిపోయిందిగా. ఇప్పు డతనికి అన్నీ నువ్వే మరి. ఇదీ ఆయన వరస. ఇలా మాట్లాడుతుంటే ఆ మనిషి దగ్గరకు మళ్లీ వెళ్లి ఎలా ఉండగలను. నన్ను ఉండమనేది అలాంటి మాటల్తో పొడిచి చంపడానికేగా!

"నాకు తెలుసు మా ఆయన గురించి. న న్నలా సాధించడంలో ఆ మనిషికి ఆనందం ఉంది. అందుకే రమ్మన్నాడు. నేను భరించలేదా మరి. ప్రపంచం ఏమన్నా అనుకోనీ. ఈ జన్మలో ఆ మనిషితో నేను ఉండలేను" అని కాంతామణి చెప్తూంటే నా మనసులో తెలీని ఆందోళన కలిగింది. ఒకవేళ రాధ కూడా ఇలాగే చెప్పేసి భర్తనీ, కూతురునీ "పర్మనెంట్"గా వదిలేస్తుందా.

అలా జరగదేమో అనిపించింది.

కాంతామణి మనస్తత్వం వేరు. రాధ అంత తెగింపు గల ఆడది కాదనిపించింది. ఏదో దుష్టగ్రహాల ప్రభావం ఆ భార్యా భర్తల మీద పనిచేస్తోంది. రాధకు కనువిప్పు కలిగి ప్రకాశ్ దగ్గరికి తిరిగి రావాలనీ, వాళ్ల కుటుంబం ఎలాగైనా కుదుటపడాలనీ నేను భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థించాను.

రెండు రోజుల తర్వాత ప్రకాశ్ ఫోన్ చేశాడు. "అమ్మా నా భార్య రాధ వచ్చేసిందమ్మా!" అంటూ పిచ్చి సంతోషంతో.

"నిజంగానా!" అన్నాను సంభ్రమాశ్చర్యాలతో.

"అవునమ్మా! ఇదిగో రాధ నా పక్కనే ఉంది మాట్లాడండి" అంటూ రాధకి ఫో నిచ్చాడు.

"నమస్కారం ఆంటీ! నా తప్పులన్నీ క్షమించండి, మా వారూ, మీరు కూడా" అన్నది గద్గద స్వరంతో. ఏం చెప్పాలో తెలీని స్థితిలో ఉన్న నాకు మళ్లీ ప్రకాశ్ గొంతు వినిపించింది. "అమ్మా రాధ చాలా ఇన్నోసెంటమ్మా. నే చెప్పలా! వాడు రాధని డబ్బు కోసమే మోసం చేశాడు. రాధ నగలూ, డబ్బు అంతా దొంగతనంగా తీసుకు వేరే కుర్రపిల్లతో వెళ్లిపోయాట్ట." అది విన్న నాకు నెత్తి మీద నుంచి ఏదో పెద్ద బరువు దించినట్లయి నా మనసు తేలికపట్టమే కాకుండా నా మనసంతా సంతోషంతో నిండిపోయింది. "పోనీలే బాబూ! మీకు మంచి రోజులొచ్చాయి. రాధ ఆ ఊబి లోంచి బయటికొచ్చి నీ దగ్గరకు చేరింది అదే పదివేలు. డబ్బూ, నగలూ పోతేపోనీ అందుకే పెద్ద లన్నారు "కాంచనం కర్మ విమోచనం" అని."